హరహర మహాదేవ

జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో మహాశివరాత్రి వేడుకలు శనివారం కనులపండువగా జరిగాయి. రాత్రి శివపార్వతుల కల్యాణం పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణం తిలకించేందుకు భక్తులు పోటెత్తారు. క్యూలైన్ల ద్వారా స్వామి వారిని దర్శించుకున్న భక్తులు స్వామి వారికి పసుపు, కుంకుమలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు అభిషేకాలు జరిపించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలుగా పులిహోర, బెల్లం పానకాన్ని అందించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

- సాక్షి నెట్‌వర్క్


మహబూబాబాద్ రూరల్: రాజన్న సన్నిధిలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్


కేసముద్రం: కాట్రపల్లి శివాలయంలో భక్తుల పూజలు


గార్ల: రాజ్యాతండాలో పల్లకీపై స్వామిని ఊరేగిస్తున్న గ్రామస్తులు


గూడూరు: అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే


మరిపెడ రూరల్: భక్తులకు ప్రసాదాలు అందజేస్తున్న ఆలయ కమిటీ నిర్వాహకులు


గూడూరు: కల్యాణానికి హాజరైన భక్తులు


గూడూరు: తాళిని చూపిస్తున్న పూజారి


నెల్లికుదురు: శ్రీరామగిరిలో దర్శనం కోసం క్యూలో భక్తులు


తొర్రూరులో పాటిమీది ఆలయంలో..


మహబూబాబాద్ రూరల్: గాయత్రి దేవాలయంలో..


గంగారం శివాలయంలో..


నర్సింహులపేట: శివాలయంలో..


చిన్నగూడూరు: ఉగ్గంపల్లిలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్యానాయక్


గూడూరు: అభిషేకం చేస్తున్న జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ.ఖాసీం


దోర్నకల్: శివాలయంలో భక్తుల పూజలు


బయ్యారం: లింగమంతులస్వామి ఆలయంలో..


కొత్తగూడ: మహాభిషేకం చేస్తున్న పూజారులు

క్లుప్తంగా

డాక్టరేట్ ప్రదానం



తొర్రూరు రూరల్: మండలంలోని చీకటాయపాలెం గ్రామానికి చెందిన వెల్పుకొండ వెంకటేష్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగువిభాగంలో డాక్టరేట్‌ను శనివారం ప్రదానం చేశారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాణ ఉద్యమం–కరపత్ర సాహిత్యం అనే అంశంపై పర్యవేక్షకుడు ఆచార్య సూర్యధంజయ్ గారి ఆధ్వర్యంలో పరిశోధన చేసినందుకు డాక్టరేట్ అందజేశారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



కురవి: మండలంలోని రాజోలు శివారు హరిదాసు తండా జీపీలో అభయ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోటలాలయ్య, నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, ఎర్రంరెడ్డి సుధాకర్‌రెడ్డి, గుగులోత్ రవి, రైతు మండల కోఆర్డినేటర్ ముండ్ల రమేష్, సర్పంచ్ భూక్య సరితవిజయ్, ఉపసర్పంచ్ భూక్య శోభన్‌బాబు, బానోత్‌వీరన్న, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

షర్మిలకు వినతి



నెహ్రూసెంటర్: మానుకోట జిల్లా గిరిజన ప్రాంతమైన ఇక్కడ నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరుతూ వైఎస్సార్ టీపీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ వెంకన్ననాయక్ శనివారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ నందులాల్ పాల్గొన్నారు.

ఎంపీ కవితకు గాజుల బహూకరణ



కురవి: భద్రకాళీ సమేత శ్రీవీరభద్రస్వామి వారిని దర్శించుకున్న ఎంపీ కవిత జాతరలో ఎంపీటీసీ చిన్నం భాస్కర్ గాజుల దుకాణానికి వెళ్లారు. గాజుల దుకాణంలో ఎంపీ కవితకు గాజులు బహూకరించారు.

వీరభద్రస్వామి కల్యాణం

గార్ల: మహాశివరాత్రి పర్వదినంను పురస్కరించుకొని శనివారం రాత్రి గార్లలోని వీరభద్రస్వామి దేవాలయంలో వీరభద్రస్వామి, సమేత భద్రకాళి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ కల్యాణం తంతును నిర్వహించారు. పీటలపై ఎం.భాస్కర్‌రావు దంపతులు కూర్చోగా అర్చకులు రామాచార్యులు, ప్రవీణ్‌కుమార్‌శర్మ కల్యాణం జరిపించారు.

బాధిత కుటుంబాలకు అండగా నిలవాలి



తొర్రూరు: బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్య అన్నారు. పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌లో ఇటీవల మృతి చెందిన జలగం ఎల్లమ్మ కుటుంబానికి శనివారం బీజేపీ రాష్ట్ర నాయకులు సోమయ్య 50కిలోల బియ్యం, ఆర్థికసాయం అందించారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ఎల్లప్పుడు ముందుండాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్, నాయకులు జలగం వెంకన్న, గుండా సురేష్, శివాజీ, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

పుస్తెమట్టెలు అందజేత



మరిపెడ రూరల్: మరిపెడ మండలం తాళ్ల ఊకల్ గ్రామంలోని ఉమామహేశ్వర ఆలయంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని దాత, లక్ష్మీసరస్వతి జ్యువెలరీ షాపు నిర్వాహకుడు తాడూరు రమేష్‌చారి తన కుటుంబ సభ్యులతో కలిసి పుస్తెమట్టెలు బహూకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు బొలగాని శ్రీను, పీఏసీఎస్ సీఈఓ నరేష్, పాల్గొన్నారు.

నిధుల కేటాయింపులో పక్షపాతం తగదు

గార్ల: బీఆర్‌ఎస్ పార్టీ సర్పంచ్‌లకు మాత్రం సీసీ రోడ్లు మంజూరు చేసి, వేరే పార్టీల సర్పంచ్‌లకు సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేయకుండా పక్షపాతం చూపిస్తున్నారని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జడ సత్యనారాయణ ఆరోపించారు. మండలంలోని 20 పంచాయతీల్లో బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన 17 పంచాయతీలకు సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.10లక్షల నుంచి రూ.20లక్షల వరకు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు కేటాయించిందని, న్యూడెమోక్రసీ, కాంగ్రెస్ పార్టీలు గెలుచుకున్న మద్దివంచ, బుద్దారం, పెద్దకిష్టాపురం పంచాయతీలకు నిధులు కేటాయించక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి అన్ని పంచాయతీల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు సమపాలల్లో కేటాయించేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సర్పంచ్ కుసిని బాబూరావు, గౌని భద్రయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ సత్యనారాయణ

పెంకు కార్మికుల వేతనాల పెంపు



నెహ్రూసెంటర్: మాట్లాడుతున్న సంఘం బాధ్యులు

నెహ్రూసెంటర్: జిల్లాలో పెంకు ఫ్యాక్టరీలలో పని చేస్తున్న కూలీల వేతనాలపై ఫ్యాక్టరీ యజమానులు, కార్మిక నాయకుల చర్చల సమక్షంలో పెంపు జరిగిందని కార్మిక సంఘాల నాయకులు శనివారం తెలిపారు. దినసరి కూలీ రేట్లు, కాంట్రాక్టు రేట్లు, నెలసరి రేట్లు పెంపుతోపాటు ఆదివారం కార్మికులకు సెలవుదినంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో టైల్స్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఎం.యేసు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఆరేల్లి కృష్ణ, తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి.సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.మధార్, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం: మహబూబాబాద్, భద్రాద్రి జిల్లాల పరిధిలోని పెంకుకార్మికుల వేతనాలను పెంచటాన్ని యజమానులు అంగీకరించారు. వేతనాల పెంపుపై శనివారం మండలంలోని గంధంపల్లిలో టైల్స్ వర్కర్స్ యూనియన్ నాయకులకు, యజమానుల ప్రతినిధుల నడుమ జరిగిన చర్చలు ఫలించాయి. ఈచర్చల్లో కార్మిక యూనియన్ నాయకులు ఏసు, కృష్ణ, సీతారామయ్య, మదార్, రాంసింగ్, వీరభద్రం, యజమాన్య ప్రతినిధులు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద దాడులను వ్యతిరేకించండి

నెహ్రూసెంటర్: కేంద్ర, రాష్ట్ర పాలకవర్గాలు మతోన్మాదాన్ని ప్రోత్సహించడం, భిన్న అభిప్రాయాలపై ఉక్కుపాదం మోపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్వేచ్ఛ జేఏసీ బాధ్యులు రఫీద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్ స్వేచ్ఛ జేఏసీ ఆధ్వర్యంలో పదోతరగతి పాఠ్యపుస్తకంలోని భాగ్యరెడ్డివర్మ జీవిత చరిత్ర భాగ్యోదయం బహిరంగ బోధన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా పీటీటీఎఫ్ కార్యకర్త, తెలుగు ఉపాధ్యాయుడు ఆగుర్తి సురేష్ బోధించారు. కార్యక్రమంలో నాయకులు సాదుల శ్రీనివాస్, మండల వెంకన్న, కొత్తపల్లి రవి, నల్లు సుధాకర్‌రెడ్డి, సామ మల్లారెడ్డి, శ్రీశైలం, శ్రీనివాసులు, రామ్మూర్తి, లింగ్యా, మల్లయ్య, భీమానాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రబెల్లి ట్రస్టు సేవలు ఎనలేనివి

తొర్రూరు/పెద్దవంగర: నియోజకవర్గంలో పేదలు, విద్యార్థులు, మహిళల అభ్యున్నతి కోసం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు అందిస్తున్న సేవలు ఎనలేనివని ఏఎంసీ చైర్‌పర్సన్ పసుమర్తి శాంత అన్నారు. ట్రస్టు చైర్‌పర్సన్ ఉషా దయాకర్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం డివిజన్ కేంద్రంలోని మంత్రి దయాకర్‌రావు క్యాంపు కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. పెద్దవంగరలో ఉషా దయాకర్‌రావు జన్మదిన వేడుకలు బీఆర్‌ఎస్ కార్యాలయంలో నాయకులు నిర్వహించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, బొమ్మెరబోయిన రాజుతో కలిసి కేక్ కట్ చేశారు.


తొర్రూరు: వేడుకల్లో పాల్గొన్న మహిళలు

మృతుడు ఖమ్మం జిల్లా వాసి

కేసముద్రం: మండలంలోని తాళ్లపూసపల్లి రైల్వేస్టేషన్‌లో శుక్రవారం శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైల్లో నుంచి జారిపడి ఓ వ్యక్తి దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. ఈమేరకు మృతి చెందిన వ్యక్తి ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం మండలపాడుకు చెందిన గాయం రవింద్ర(19)అనే బీటెక్ విద్యార్థిగా, వరంగల్ రైల్వే పోలీసులు శనివారం గుర్తించినట్లు తెలిపారు. కాగా హైదరాబాద్‌లో బీటెక్ చదువుతున్న రవింద్ర, తనస్నేహితుడైన తోడేటి నరేష్‌తో కలిసి సికింద్రాబాద్ నుంచి ఖమ్మంకు శాతవాహన ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరారు. ఈ క్రమంలో తాళ్లపూసపల్లి రైల్వేస్టేషన్‌లో 431/4–6 కిలోమీటర్ డౌన్‌లైన్ వద్ద ప్రమాదవశాత్తు అతడు జారిపడటంతో తలకు తీవ్రగాయమై, కాళ్లు చేతులు విరిగి అక్కడికక్కడే మృతి చెందాడు. శవపరీక్ష అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

శునకాల దాడిలో గొర్రెలు మృతి

దంతాలపల్లి: మండలం పెద్దముప్పారంలో వీధి కుక్కలు వీరంగం సృష్టించాయి. గ్రామానికి చెందిన గాదరపోయిన లక్ష్మయ్య శనివారం గొర్రెలను మేతకు తీసుకెళ్లాడు. వీధికుక్కలు 20 గొర్రెలపై దాడిచేయగా 10గొర్రెలు చనిపోగా మరో 10గొర్రెలు గాయపడ్డాయి. రూ.2లక్షల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు విలపించాడు.

హామీల అమలులో కేసీఆర్ విఫలం

నర్సంపేట : సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యాడని మాజీ ఎంపీపీ గటిక అజయ్‌కుమార్ ఆరోపించారు. ఈ మేరకు పట్టణంలో ప్రజా గోస–బీజేపీ భరోసా కార్నర్ సమావేశం పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్ అధ్యక్షతన శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజలకు కుల భవనాలు ఇస్తామని హామీ ఇచ్చి నెరవేర్చకపోగా మభ్యపెడుతున్నారన్నారు. కార్యక్రమంలో పృథ్వీరాజ్, వల్లాజి నరేందర్, ఠాకూర్ విజయ్‌సింగ్, చిలువేరు రజనిభారతి, రేసు శ్రీనివాస్, గుంటి వీరప్రకాశ్, కొంపెల్లి రాజు పాల్గొన్నారు.

వేయింగ్ మిషన్ల అందజేత

తొర్రూరు: అంగన్‌వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ రమేష్ అన్నారు. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషా దయాకర్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీవాణి ఎడ్యుకేషనల్, సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో దాతల చేయూతతో శనివారం డివిజన్ కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రాలకు 15 బరువు తూచే యంత్రాలను అందజేశారు. సొసైటీ వ్యవస్థాపకురాలు, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ నాగవాణితో కలిసి ఆర్డీఓ అంగన్‌వాడీ టీచర్లకు అందజేశారు. ఆర్డీఓ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలో పౌష్టికాహారం అందిస్తున్నారన్నారు. నాయకులు శ్రీనివాస్, సోమయ్య, సూపర్‌వైజర్లు సునీత, గౌసియా, విమల పాల్గొన్నారు.


అందజేసిన వేయింగ్ మిషన్లతో అంగన్‌వాడీలు

వసతుల ఏర్పాటు కోసం వార్డుల్లో పర్యటన


వార్డు సమస్యలపై చర్చిస్తున్న చైర్మన్ వీరన్న

దోర్నకల్: దోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు వసతుల కల్పనకు వార్డుల్లో పర్యటిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో శనివారం మున్సిపల్ చైర్మన్ పర్యటించి సమస్యలపై స్థానికులతో చర్చించారు. సీఎం కేసీఆర్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.25కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేశారని తెలిపారు. తాగునీరు, డ్రెయినేజీ, సిమెంటు రోడ్లు, విద్యుత్ సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. వార్డుల్లో స్థానికులతో చర్చించి వసతుల కల్పనకు నిధులు కేటాయించనున్నట్లు చైర్మన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కాలా మునికాజైన్, జనార్ధన్, నాయకులు వాజీద్, శ్రీనివాస్, మౌటం రాజ్‌కుమార్, యశోధర్‌జైన్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

జయప్రదం చేయాలి

బయ్యారం: పోడురైతుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ఆదివాసీ అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నా జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సురేష్, పర్శ, వెంకన్న, పుల్లన్న, ముతేష్, వెంకటనర్సమ్మ, కమల, వెంకటనర్సు పాల్గొన్నారు

రూ.20వేల విరాళం అందజేత



కురవి: భద్రకాళీ సమేత శ్రీవీరభద్రస్వామి ఆలయంలో అన్నదానానికి శనివారం ఖమ్మంకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రాము రూ.20వేల విరాళాన్ని చెక్కు రూపంలో ఆలయ చైర్మన్ బాదావత్ రామునాయక్‌కు అందజేశాడు. వీరభద్రస్వామిని కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ రాంచంద్రునాయక్ దర్శించుకున్నారు.

పీడీయాక్ట్ నమోదు



తొర్రూరు రూరల్: మండలంలోని కొమ్మనపెల్లి తండాకు చెందిన గుగులోతు అనిల్ అనే వ్యక్తి తరచూ గుడుంబా తయారు చేయడం, అక్రమంగా విక్రయించడం ద్వారా గతంలో అనేక కేసులు నమోదు చేసి హెచ్చరించిన అతనిలో మార్పు రాలేదన్నారు. దీంతో పీడీ యాక్ట్ క్రింద కేసు నమోదు చేసినట్లు తొర్రూరు ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు శనివారం తెలిపారు. అరెస్టు చేసి చర్లపల్లి జైల్ హైదారాబాద్‌కు తరలించినట్లు సీఐ చెప్పారు.

వృద్ధురాలి ఆత్మహత్య

నెల్లికుదురు: కడుపులో మంట భరించలేక ఓ వృద్ధురాలు పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం తారాసింగ్ బావితండాకు చెందిన గుగులోతు వాలి (75) కొంత కాలంగా (అల్సర్) కడుపులో విపరీతమైన మంటతో బాధపడుతుండేదన్నారు. దీంతో శనివారం ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.

బియ్యం అందజేత

కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌కి చెందిన అమీర్ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేరకు బాధిత కుటుంబానికి, గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య శనివారం క్వింటా బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సట్ల నర్సయ్య, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్, రమేష్, స్వామి, జనార్దన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వరస్వామికి బోనాలు



గార్ల: మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని గౌడ కులస్తుల ఆరాధ్యదైవం కంఠమహేశ్వరస్వామికి శనివారం గార్ల పట్టణ గౌడసంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని గార్ల పురవీధుల్లో మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించి, దేవాలయం చుట్టూర ప్రదక్షిణలు చేసి స్వామికి బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు సతీష్, కుమార్‌గౌడ్, శ్రీనుగౌడ్, కృష్ణగౌడ్ పాల్గొన్నారు.